సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కృషి

కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, సతీశ్ గౌడ్

సీనియర్ సిటిజన్లను సత్కరిస్తున్న కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సతీశ్ గౌడ్

బాలానగర్, మార్చి 15: సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, పట్టణగారు కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం బాలానగర్‌లోని హెచ్‌ఏఎల్ ప్రాంగణంలో తెలంగాణ సీనియర్ సిటిజన్ల ఫోరం అధ్యక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లు తమ శేష జీవితంలో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల సలహాలు, సూచనల మేరకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ఫొటోలతో మార్ఫింగ్ .. విద్యార్థినికి బ్లాక్ మెయిల్

ముగ్గురు బాలురు అరెస్టు

శేరిలింగంపల్లి, మార్చి 15: మార్ఫింగ్ ఫొటోలు, వీడియోతో 10వ తరగతి చదువుతున్న తోటి బాలికను అదే తరగతికి చెందిన ముగ్గురు బాలురు బ్లాక్ మెయిల్ చేయడంతో బాలిక తల్లిదండ్రులకు తెలిపింది. దీంతో బాధితురాలి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయించగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని ముగ్గురు బాలురను అరెస్టు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలిలోని ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాలికకు అదే తరగతిలో చదువుతున్న ఓ బాలుడు మంచి స్నేహితుడయ్యాడు. ఈ క్రమంలో మార్ఫింగ్ చేసిన వీడియోతో సదరు స్నేహితుడు బాలికను బ్లాక్ మెయిల్ చేయడంతో ఇద్దరు ప్రైవేటుగా కలుసుకున్నారు. ఆ సమయంలో అదే తరగతికి చెందిన మరో బాలుడు వీడియో తీశాడు. సదరు వీడియోను మరో స్నేహితుడికి పంపించాడు. వీడియో తెప్పించుకున్న మరో విద్యార్థి బాలికను బ్లాక్ మెయిల్ చేసి వేధించసాగాడు. దీంతో ఆ బాలిక తరగతి గదిలో ఎవరూలేని సమయంలో సదరు సెల్‌ఫోన్‌ను పగులగొట్టింది. ఈ విషయం మరో విద్యార్థి చూశాడు. వీడియో తీసిన విద్యార్థి నుంచి మరో సారి వీడియో తెప్పించుకున్న 3వ విద్యార్థి బాలికను వేధించసాగాడు. బాలిక వీడియో తన వద్ద ఉందని, తన సెల్ఫోన్ పగులగొట్టడం రికార్డు అయ్యిందంటూ బ్లాక్ మెయిల్ చేయసాగాడు. కాగా, బాలికను తోటి విద్యార్థులు బ్లాక్ మెయిల్ చేయడం గమనించిన తోటి విద్యార్థినులు బాధితురాలి తల్లిదండ్రులకు విషయం చెప్పారు. దీంతో తల్లిదండ్రులు బాధిత బాలికతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని ముగ్గురు బాలురను అరెస్టు చేశారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట బురిడీ.. నిందితుడి అరెస్ట్

శేరిలింగంపల్లి, మార్చి 15: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను బురిడీ కొట్టించి డబ్బులు దండుకున్న ఓ మోసగాడిని అరెస్టు చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన గోపి(24) ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ నాలెడ్జిటి సమీపంలో ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను నమ్మించాడు. ఒక్కొక్కరి నుంచి రూ.2.5 లక్షలు మాట్లాడుకుని మొత్తం ముగ్గురిని దగ్గరి నుంచి రూ: 7.5 లక్షలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అడ్వాన్స్ రూపంలో ముగ్గురు బాధితుల నుంచి రూ.2.5లక్షలు తీసుకున్నాడు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినట్లు నకిలీ ఉద్యోగ నియామక పత్రాలను సృష్టించి వారికి అందజేశాడు. గోపి ఇచ్చిన నకిలీ ఉద్యోగ నియామకపత్రాలతో మాదాపూర్ నాలెడ్జి సిటీలోని సదరు సాఫ్ట్‌వేర్ కార్యాలయానికి చేరుకున్న నిరుద్యోగ బాధితులు తమ మోసపోయామని గుర్తించి సమీపంలోని రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు నర్రావుల గోపిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బెల్టు దుకాణాలపై బాచుపల్లి పోలీసుల దాడులు

17వేల విలువైన మద్యం స్వాధీనం.. ముగ్గురిపై కేసు

దుండిగల్, మార్చి 15: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై బాచుపల్లి పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన ప్రకారం... సైబరాబాద్ కమిషనరేట్, బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ హోలీ పండుగ రోజున మద్యం బెల్ట్ దుకాణాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు పలు షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.17వేల విలువజేసే మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు సెలవు రోజు కూడా మద్యం విక్రయిస్తున్నందుకుగాను మూడు బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. నిర్వాహకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని ఒకరి మృతి

మియాపూర్, మార్చి 15: వాటర్ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వ్యాపూర్ పోలీసులు శనివారం రాత్రి తెలిపిన ప్రకారం... పులి మాల్యాద్రి శుక్రవారం రాత్రి మియాపూర్ మయూరినగర్ నుంచి గోకరాజు రంగరాజు కళాశాల వైపు వెళుతుండగా.. అతివేగంగా దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టింది. దీంతో వాహనంపైన ఉన్న మాల్యాద్రి రహదారిపై పడి తీవ్రగాయాలతో ఘటనా స్థలంలో మృతి చెందాడు. మృతుడు కుమారుడి ఫిర్యాదు మేరకు వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.

కాలనీల్లో తాగునీటి సమస్యలున్నాయి

ఎమ్మెల్యే కృష్ణారావుకు కాలనీవాసుల వేడుకోలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 15: అల్లాపూర్‌లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్లాపూర్ డివిజన్ రాధాకృష్ణనగర్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలువగా.. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలకు సరిపడా తాగునీటిని అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాలనీలలో తాగునీటిని సమృద్ధిగా సరఫరా చేయాలని అధికారులను కోరారు. అలాగే కాలనీలో పలు సమస్యల పరిష్కారానికి సహకరిస్తారని నూతన కమిటీ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఉన్నారు.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసిన రాధాకృష్ణనగర్ నూతన కమిటీ సభ్యులు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

మియాపూర్, మార్చి 15: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్‌లో ముస్లిం మైనార్టీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో చేసే ఉపవాస దీక్షలతో అల్లాహ్ అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి విశేష కృషి చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పార్టీ నేతలు, ముస్లిం మైనార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నాం..

పొల్యూషన్ బోర్డ్ అధికారులను కలిసిన బాచుపల్లి వాసులు

దుండిగల్, మార్చి 15: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోనే వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శనివారం సనత్‌నగర్‌లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను కలిశారు. సందర్భంగా తమ, తమ కాలనీలు బస్తీల ప్రజలు ప్రతినిత్యం వాతావరణ కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా పరిశ్రమల నుంచి వెలువడుతున్న విషవాయువులు, దుర్వాసనలతో రోగాల బారిన పడుతున్నారని పొల్యూషన్ బోర్డ్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్‌కు వివరించారు. తక్షణమే వాటిని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా టీఎఫ్ఎల్ క్వీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నుంచి బయపడుతున్న రసాయన వ్యర్థాలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని సాయి అనురాగ్ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. దీంతో వచ్చేవారం జరిగే టాస్క్‌ఫోర్స్ సమావేశానికి టీఎఫ్ఎల్ నిధులను పిలిచి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సాయి అనుభవ కాలనీవాసులు తెలిపారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాచుపల్లి పరిసర ప్రాంతాల్లో రెండు ఎయిర్ క్వాలిటీ మెజర్మెంట్ సిస్టంలను ఏర్పాటు చేస్తామని, అందులో ఒకటి హిల్ కౌంటిలో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపినట్లు వారు పేర్కొన్నారు.



ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సాయిఅనురాగ్ కాలనీవాసులు

వేసవిలో తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడండి

జలమండలి అధికారులకు కార్పొరేటర్ సతీశ్ గౌడ్ సూచన

బాలానగర్, మార్చి 15: వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జలమండలి అధికారులకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ సూచించారు. శనివారం దూకిన పరిధిలోని భరత్‌నగర్ జేపీనగర్ ఎస్బీఐ నగర్ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు జలమండలి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఫతేనగర్ డివిజన్ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలు బస్తీల్లో తాగునీటి సరఫరాలో ప్రెషర్ రాకుండా కావాల్సిన నీటిని సరఫరా చేయాలని కోరారు. డివిజన్ ప్రజలకు గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా అవసరమైన నీటిని అందించి ప్రజలకు మేలు చేయాలన్నారు. జేపీనగర్‌లో అవసరమైనచోట కొత్త పైపులైన్ వేసి నేటి సరఫరాను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం శివ మేనేజర్ జెక్కీ, కిశోర్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, ఉమారాణి, జ్యోతి గౌడ్, సుదర్శన్ రెడ్డి, సురేశ్ నాయుడు, సాంబశివారెడ్డి, రవీందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులు జలమండలి అధికారులతో కలిసి తాగునీటి సరఫరాపై సమీక్ష చేస్తున్న కార్పొరేటర్ సతీశ్ గౌడ్

కాలనీల్లో వసతులను మెరుగుపరుస్తా..

మియాపూర్, మార్చి 15: కాలనీలలో సమస్యలను పరిష్కరించి వసతులను మరింతగా మెరుగుపరుస్తానని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్‌నగర్ హెచ్ఎంటీలోని రెయిన్బో హోమ్స్ కాలనీలకు చెందిన ప్రతినిధులు కార్పొరేటర్‌ని శనివారం కలుసుకొని పరిష్కరించాల్సిన సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కాలనీలలో డ్రైనేజీ అంతర్గత రహదారులు తాగునీటి వసతులను మరింత మెరుగుపరుస్తానని, వేసవిలో తాగునీటి పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి ద్వారా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కాలనీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ మైనార్టీ నాయకులు మోహిన్, యదుల్ల, కాజా, ఇబ్రహీం, భాష, మక్బూల్, మహిబు, అజీమ్, స్థానిక నాయకులు రాజు గౌడ్, విజయ్, పాండు, రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు సుధీర్, ప్రకాశ్,సంతోశ్‌రాయ్, మహేశ్, వెంకటేశ్, చిట్టిబాబు, చెన్నకేశవ, శర్మ, శివ, రామకృష్ణ, సంతోశ్, సంపత్‌రావు, విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కూచిపూడి నృత్యార్చన

మాదాపూర్, మార్చి 15: కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆహూతులను విశేషంగా అలరించారు. అన్నమాచార్య భావనవాహిని అధ్యక్షురాలు, పద్మశ్రీ, డా. శోభరాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్యపురం విద్యార్థులతో కూచిపూడి నృత్య ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో భాగంగా రాఘవ కూచిపూడి వృత్త సంగీత కళా నిర్ణయం సంస్థకు చెందిన కళాకారులు కరువు సాయి శ్రావ్య తమ శిక్షబృందం శ్రీగౌరీ, తన్విక సిరి, లాస్య, పర్ణిక, కీర్తి, మనస్వి, తాన్యశ్రీ, మేధా, స్వర్ణ, మిశిక, నేహా, లిక్షిత, సహస్ర, అదివో అల్లాదిగో శ్రీహరి వాసము వంటి సంకీర్తనలకు నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం శ్రీస్వరసిద్ధి వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

నృత్య ప్రదర్శనతో అలరిస్తున్న కళాకారులు

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, మార్చి 15: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. నియోజకవర్గం పరిధి, గాజులరామారం(సర్కిల్) డివిజన్‌లోని రోడా మేస్త్రినగర్(బి)లో రూ.55లక్షలు, సుభాశ్‌చంద్రబోస్‌నగర్(బి)లో రూ. 60లక్షలతో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైన సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు బుచ్చిరెడ్డి, ఆరిఫ్, జాంగిర్ హుస్సేన్, ఆంజనేయులు, నవీన్, బలరాం, యాదగిరి, కొండయ్య, గుండమ్మ, చాంద్ భాయ్, హైదర్, బస్తీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 21, కాకరకాయ 45, బీరకాయ 40, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 16, కాలీఫ్లవర్ 20, దొండ 40, చిక్కుడు 55, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 15, క్యాప్సికం 31, ఆలుగడ్డ 21, కీరా 15, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 43, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 6 నుంచి 8, పచ్చి బఠాని 40, పొప్పడికాయ 40, పుట్ట గొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

యువతి అదృశ్యం

అదృశ్యమైన రూప(ఫైల్)

దుండిగల్, మార్చి 15: ఓ యువతి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని కృషి కాలనీ రాజిరెడ్డినగర్‌కు చెందిన భాస్కర్ కుమార్తె పి.రూప (22) శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో వెతికారు. బంధువులు, స్నేహితుల ఇండ్లల్లోనూ ఆరా తీశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తేవాలి

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి

బాచుపల్లిలోని తెలుగు యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు

దుండిగల్, మార్చి15: సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్య తోకల చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పలువురు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థులతో కలిసి బాచుపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉద్యోగ నియామకాల ప్రకటనకు వ్యతిరేకంగా నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో ఎన్నో ఏండ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడుతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏం నష్టం జరుగుతుందో అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ, ముదిగొండ నవీన్, ప్రశాంత్, దుద్దెల హరిప్రసాద్, అశోక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురి నృత్యకారుల ప్రదర్శనలో సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో భాగంగా శనివారం భరతనాట్య కళాకారులు అశ్విని, హర్షిత రెడ్డి, ఐక్యత వర్మ, సాయి రామ్ పుష్పాంజలి, వినాయక కౌతం, నటేష కౌతం, బ్రహ్మ సంధి కౌతం, హంసానందిని జతిస్వరం, పరిపాహిశ్రీ చాముండేశ్వరిదేవి కృతి, పదం, శృంగార లహరి, సురిటి తిల్లానా అంశాలను ప్రదర్శించిన తీరు ఆద్యంతం ఆకట్టుకుంది. – కొండాపూర్, మార్చి 15

టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు. జగద్గిరిగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శనివారం పే బ్యాక్ అధ్వర్యంలో పరీక్ష కిట్లు అందజేశారు. హై స్కూల్ హెచ్ఎం సుభాష్‌చంద్రబోస్, సంఘం ప్రతినిధులు పీతల కుమార్, నాగేశ్వరరావు, సాంసన్, అబ్రహం, వీరయ్య, వంపు మల్లేశం, పర శురాం, రాజ్‌కమల్, ఏడుకొండలు, గౌతమ్ పాల్గొన్నారు. – జగద్గిరిగుట్ట, మార్చి 15

నేడు స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు

అల్లాపూర్, మార్చి15 : నేడు స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి జరగనున్నాయి. ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరిగే సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఈసారి అభ్యర్థులు కె.నారాయణ రెడ్డి, వినోద్ పోటీ పడనున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, తదుపరి ఓట్ల లెక్కింపు ఫలితాలను కూడా వెల్లడించనున్నట్లు ఎన్నికల అధికారి సంఘం సురేందర్ గౌడ్ తెలిపారు.

అడ్రస్ మర్చిపోయిన వృద్ధురాలు

వృద్ధురాలు కాశమ్మ

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 15: ఇంటి అడ్రస్ తెలియక ఓ వృద్ధురాలు కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నది. కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన జలదుర్గం కాశమ్మ (75) అడ్రస్ తెలియడం లేదని శనివారం ఉదయం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నది. తన కూతురు పేరు నాగలక్ష్మి అని, కూ కట్‌పల్లిలో నివాసం ఉంటామని చెప్పింది. ఈ వృద్ధురాలికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వృద్ధురాలిని తీసుకెళ్లాలని పోలీసులు కోరుతున్నారు.

PUBLIC NOTICE

The Public in General are hereby by informed that my clients: 1.Sri Mukesh Bansal & Manoj Bansal, both Resident of entered into an Agreement of Sale with 1. Sri N.Prabhakar Goud & 2. Sri N.Pentaiah Goud, both Sons Sri N.Narayana Goud Resident of Alwal, Secunderabad for purchase of Duplex House No. E-4 with Municipal bearing No. 1-4-121/2/127 with a plinth area of 2750 Sq.yds., constructed over Plot No. 127 & 128, admeasuring 156.25 Sq.yds. from out of 625 Sq.yds. a project poupurly known as VISWAM HOMES, FORING PART OF Sy.No. 592 & 593, situated at Jonnabanda, Alwal Village, Malkajgiri Mandal, Medchal Malkajgiri District and also paid substantial amount as advance and earnest money to them.

My client is contemplating to complete the sale transaction. If anybody got any objection or claim of whatsoever over the above land may contact the undersigned with relevant documents within one week from the date of this notice, failing which my client shall proceed with the sale transaction and no objections will be entertained thereafter.

Sd/- M/s M.GOVERDHAN REDDY, G.CHANDRASHEKAR REDDY, R.SAI RAJ REDDY, Advocates
Plot No. 6, Sri Malani Colony, Tarbund, Secunderabad-9, **Ph.No. 9866118803.**

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

అల్లాపూర్ గాయత్రినగర్‌లో నిర్మాణాలు కూల్చివేస్తున్న అధికారులు

అల్లాపూర్, మార్చి15: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని నిర్మాణం పూర్తయ్యాక వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ మూసాపేట సర్కిల్-23 అధికారులు శనివారం కూల్చివేశారు. 1140 గజాల్లో సెల్లార్, స్టీల్ అనుమతులతో నిర్మించిన ఐదు అంతస్తుల భవనంలో 25 ఫ్లాట్లు నిర్మించారు. ఇందులో 22 ఫ్లాట్లను విక్రయించిన బిల్డర్ మూడు ఫ్లాట్లు తన వద్ద ఉంచుకున్నాడు. అయితే వర్కింగ్ స్థలం 25 వాహనాల కంటే అదనంగా పార్కింగ్ చేసుకోవడానికి స్థలం ఉందని, అందులో సదరు బిల్డర్ వ్యాపార సముదాయాలు నిర్మించేందుకు నిర్మాణం ప్రారంభించాడు. ఇది గమనించిన అపార్ట్మెంట్ వాసులు రెసిడెన్షియల్ అనుమతులతో ఉన్న అపార్ట్మెంట్‌లో కమర్షియల్ నిర్మాణం ఎలా చేపడుతారని సదరు బిల్డర్‌ను నిలదీశారు. ఇది న